నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం మే 29, 2024 www.navatelangana.com

సైన్స్ మాత్రమే బోధించేలా ఉత్తర్వులు ఇవ్వాలి

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఇటీవల ఫిజికల్ సైన్స్ టీచర్లు 6, 7 తరగతులకు గణితం బోధించాలని ఉత్తర్వులు జారీ చేసిందని, గణితం సబ్జెక్టును కేవలం 10 వ తరగతి వరకు మాత్రమే చదువుకుని ఫిజికల్ సైన్స్ టీచర్లుగా కొనసాగుతున్న అనేక మంది ఏ విధంగా మ్యాథ్స్ బోధిస్తారని ప్రభుత్వం పునరాలోచించి వెంటనే సైన్స్ మాత్రమే బోధించేలా సవరణ ఉత్తర్వులు జారీచేయాలని నకిరేకల్ డివిజన్ ఫిజికల్ సైన్స్ టీచర్ల ఫోరం సభ్యులు వీర్లపాటి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫిజికల్ సైన్స్ టీచర్లు 6 నుండి 10వ తరగతి వరకు ఫిజిక్స్, కెమిస్ట్రీ మాత్రమే బోధించడం సబబుగా ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఈ విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం నుంచి సవరణ ఉత్తర్వులు ఇప్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫోరం సభ్యులు పి.నరసింహ చారి, బెల్లి రమేష్, తీగల డేవిడ్, పి. తిరుమలయ్య, వై .లింగారెడ్డి ఎస్. నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన గార్లపాటి శ్రీనివాస్(54)అనారోగ్యం తో మృతి చెందారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి విషయం తెలుసుకొని మంగళవారం మృతుని అంత్యక్రియలు అనంతరం అన్నదానం చేశారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సులు

- ఎన్నికల సంఘం పరిశీలకులు రాహుల్ బొజ్జ సమక్షంలో సీల్
- 72.44 శాతం పోలింగ్ నమోదు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈ నెల 27 (సోమవారం) జరిగిన వరంగల్ ,ఖమ్మం,నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ అనంతరం పోలైన బ్యాలెట్ బాక్సులను నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసన మండలి పట్ట భద్రుల నియోజకవర్గం పరిధిలోకి వచ్చే 12 జిల్లాల నుండి వచ్చిన బ్యాలెట్ బాక్సులన్నింటిని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో ఎన్నికల సంఘం పరిశీలకులు రాహుల్ బొజ్జ సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆధ్వర్యంలో బ్యాలెట్ భద్రపరిచి సీల్ చేశారు. బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డీఎఫ్ ఓ రాజా శేఖర్, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డీపీఓ మురళి, పీఆర్ ఈఈ భూమన్న, ఎస్‌బీ డీఎస్పీ రమేష్, బీజేపీ నుండి ఎలక్షన్ ఏజెంట్ నాగం వర్షిత్ రెడ్డి, తీన్మార్ మల్లన్న ఏజెంట్ కాశీ,అభ్యర్థి రవి, బీఆర్ఎస్ నుండి అధికారిక ఏజెంట్ తదితరులు పాల్గొన్నారు.

72.44 శాతం పోలింగ్ నమోదు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 72.44 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 78.59 శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా ఖమ్మం జిల్లాలో 67.62 పోలింగ్ శాతం నమోదయ్యింది. ఎన్నికల ను ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, పట్టభద్రులైన ఓటర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు,12 జిల్లాల సిబ్బంది అందరికీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కృతజ్ఞతలు తెలిపినట్లు రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన పేర్కొన్నారు.

జిల్లాల వారీగా తుది పోలింగ్ శాతం వివరాలు....



యాదాద్రి భువనగిరి జిల్లా 78.59 శాతం జనగాం 76.34, సిద్దిపేట 76.13, ములుగు 74.58, జయశంకర్ భూపాలపల్లి 73.62, నల్గొండ 73.29, సూర్యాపేట 73.15, వరంగల్ 72.68 ,హనుమకొండ 72.45, మహబూబాబాద్ 72.15, భద్రాద్రి కొత్తగూడెం 69.95, ఖమ్మం 67.62 నమోదయ్యింది.

చెరువు శిఖం భూములను
కబ్జా చేస్తే కఠిన చర్యలు

- జేసీబీ స్వాధీనం, ఇద్దరిపై కేసు నమోదు
- ఆర్డీఓ జి. శ్రీనివాసరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



చెరువు శిఖం భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమణ ఆర్డీవో జి.శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గారపల్లి గ్రామంలోని పందిర్లపల్లి చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం మిర్యాలగూడ మండల పరిధిలోని యాద్గారపల్లి (పందిర్ల పల్లి) చెరువును పరిశీలించి అక్రమంగా తవ్వకాలు జరుపుతున్న జేసీబీని సీజ్ చేసామన్నారు, అదేవిధంగా భూములను ఆక్రమిస్తున్న ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు. డివిజన్ పరిధిలోని చెరువులన్నిటిని త్వరలోనే సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని డీఐ మండల సర్వేయర్‌ను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించామన్నారు. చెరువు శిఖం ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువులు బాగుంటేనే దాని పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు మెండుగా ఉంటాయని తెలిపారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో గల రుద్రప్ప చెరువు మొత్తం 360 ఎకరాలు కాగా చెరువును సర్వే చేయించగా సుమారు 120 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఈ చెరువు శిఖం భూములను ఆక్రమించిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రుద్రప్ప చెరువుకు మొత్తం బౌండ్రీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట నీటిపారుదల ఏఈ విజయలక్ష్మి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఠాగూర్ రామకృష్ణ. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఉపాధికూలీలకు
పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు రావలసిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మిర్యాలగూడ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని, ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో క్రమేపీ నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకుపోయాయన్నారు. వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పనిచేసే చోట సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. నీడ నీరు మెడికల్ కిట్టు లాంటి వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని దాని అమలు కోసం1894 జీవో ప్రభుత్వం రిలీజ్ చేసిందన్నారు. సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలకు అప్పగించడం జరిగిన ఎక్కడ కూడా సరిగ్గా అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు కేటాయించి కూలీలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా దినసరి కూలి రూ.600 ఇచ్చి ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ఫీల్డ్అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని చెప్పిన ఐదు నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఉపాధి కార్మికుల సమస్యలపై జూన్ 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు.జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు బాల సైదులు, సుకన్య హనుమంతు, అలివేలు, ఇంద్ర పల్లి మారయ్య, పూలమ్మ పాల్గొన్నారు.



వివాదాస్పద స్థలంపై డీఎల్‌బీపీఓ విచారణ

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రంలో ఉద్యోగులు కొనుగోలు చేసిన స్థలంలో కొంతమంది అక్రమనిర్మాణాలు చేపడుతున్నారని ఉద్యోగులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం దేవరకొండ డివిజనల్ పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు నాంపల్లి గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారు. రికార్డులను స్వాధీనం చేసుకొని వివాదాస్పదమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి రికార్డులను పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.వెంకటేశం, ఉద్యోగ సంఘం నాయకులు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గ్యార నరసింహ, మండల అధ్యక్షుడు సిలివేరు నారాయణ, కత్తి కృష్ణారెడ్డి, గాదెపాక రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం పోరాడుదాం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఉపాధిహామీ చట్టం రక్షణ కోసం పోరాటం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నల్గొండ మండల ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పని చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధికూలీలపై ఉందన్నారు. 200 రోజులకు పని దినాలు పెంచాలని, బడ్జెట్లో నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కట్ట అంజయ్య, పట్టణ ఉపాధ్యక్షులు పనస చంద్రయ్య, తెలకలపల్లి శ్రీను, దండెంపల్లి మారయ్య శోభ, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు
పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాలలో..

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఏండ్ల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నా సకాలంలో వేతనాలు అందించకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ జయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు మాజీ ఎంపీటీసీ నెలికంటి నర్సింహ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మహంకాల బాలమ్మ , నాయకులు వలిగొండ లింగయ్య, కాసర్ల యాదయ్య, ముదిగొండ లలిత ,మహంకాళ సత్తెమ్మ ,మేడి లక్ష్మమ్మ, జయమ్మ ,మీనమ్మ, మేడి అంజమ్మ పాల్గొన్నారు.

చండూరు : పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేసి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ కోరారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన నిర్ణయించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కార్మికులను విస్మరించిందని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం ఏర్పడి కూడా ఆరు నెలలు గడుస్తున్నా కార్మికులను పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు స్పెషల్ గ్రాంట్ ఏర్పాటు చేసి వేతనాలు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ మండల అధ్యక్షులు నాంపల్లి శంకర్, ఉపాధ్యక్షులు వెంకటాచారి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



చండూరులో..

నిరుపేద కుటుంబానికి గాంధీజీ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ - చండూరు

పట్టణకేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు చిలుకూరి పరమేశ బాబు ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గాంధీజీ ఫౌండేషన్ చైర్మెన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, పున్నబిక్షమయ్య, రావిరాల రాజేంద్రప్రసాద్, ఏలె సుధాకర్, జూలూరు వెంకటేశం, యాదగిరి, తిరందాసు ఉమాశంకర్, చెరుపల్లి సాయి, గంజి నరసింహ, గంజి బిక్షం, జూలూరు మల్లేష్, గుండు సంతోష్, కర్నాటి రామకృష్ణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ క్రీడా, యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హాకీ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు మంగళవారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మెన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో పండ్లు ,అల్పాహారం పంపిణీ చేశారు. సేవా సంస్థ చైర్మెన్ మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను తమదైన రీతిలో ఉపయోగించుకుంటున్నారన్నారు. క్రీడలతో మానసిక ,శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు లవ కుమార్, హాకీ కోచ్ గంగాపురం రాము, కబడ్డీ క్రీడాకారుడు ఎలుగు శేఖర్, జాతీయ హాకీ క్రీడాకారిణి మర్రి కల్పన, సీనియర్ హాకీ క్రీడాకారుడు ఉయ్యాల నరేష్, ఉపాధ్యాయులు కూనూరు మధు పాల్గొన్నారు.

తెలుగు వారి ఆత్మగౌరవం కాపాడిన ఎన్‌టీఆర్



మిర్యాలగూడ

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలుగు వారి ఆత్మగౌరవం కాపాడినది ఎన్‌టీఆర్ అని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు.ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా మంగళవానం పట్టణకేంద్రంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని చెప్పారు. రాజకీయాలోకి వచ్చి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని తెలిపారు. జెడ్పీ మాజీ చైర్మెన్ సిడి రవినాయక్, కాంగ్రెస్ నాయకులు చలపతి రావు, పాదురీ ప్రసాద్, పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్ బాబా పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాన్య నాయక్ , మండల కన్వీనర్ చిలకల వెంకన్న, నూక పంగు కాశయ్య, మచ్చా సైదులు ఉప్పలపాటి గోపాల కృష్ణ, గంధం శ్రీనివాస్, ఏచూరి అనంత రాములు, వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్ ,బొంగరాల మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : తెలుగుజాతి గర్వించే మహోన్నతవ్యక్తి నందమూరి తారకరామారావు అని టీడీపీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం గౌడ్, సీనియర్ నాయకుడు సీమ లింగయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, అభిమానులు బొడిగె విజయ్ కుమార్, బండ అంజయ్య, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, బుస్సు మధుసూధన్, మండలోజు శ్రీనివాసచారి, రాచకొండ వెంకటేశం, మస్కు వెంకటేశం , తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలో టీడీపీ భువనగిరి అధికార ప్రతినిధి ఎండి. షరీఫ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సలహాదారుడు బోడ బిక్షం, మండల ఉపాధ్యక్షుడు అబ్బన బోయిన అంజయ్య, పట్టణ అధ్యక్షులు గంటా అంజయ్యఅనిల్ కుమార్, చామలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్



చండూరు

నకిరేకల్ : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని టీడీపీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజు, మండల అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్, పట్టణ అధ్యక్షులు పసుపులేటి క్రుష్టారెడ్డి, కేతెపల్లి మండల అధ్యక్షుడు దోనాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రదాన కార్యదర్శి గాదగోని ఏడుకొండలు , యాతాకుల ధనమ్మ, వాలుగొండ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



విత్తన దుకాణాల్లో వ్యవసాయాధికారి తనిఖీ

నవతెలంగాణ - నాంపల్లి

మండలంలోని పలు విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి డి..మల్లేష్ మంగళవారం తనిఖీ చేశారు. విత్తన దుకాణ యజమానులు రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, రోజువారి అమ్మకాలు విత్తన చట్టానికి లోబడి జరపాలని, అమ్మకాలకు సంబంధించి రైతు వారి రిజిస్టర్‌లను మెయింటెన్ చేయాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి గుడ్డ సంచిలో గాని, లూజు విత్తనాలను విడిగా అమ్మినా, ప్రభుత్వ అనుమతి లేనటువంటి హెచ్‌టి కాటన్ బిటి3 పత్తి విత్తనాలను అమ్మినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | మే 29, 2024 | www.navatelangana.com

ఫొటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ కోదాడరూరల్

ఫొటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఫొటోగ్రాఫర్‌కు, దొరకుంట గ్రామానికి చెందిన మరొక ఫొటోగ్రాఫర్‌కు ఆ సంఘ కుటుంబ భరోసా నిధి నుండి ఇరువురి కుటుంబాలకు రూ.10 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్‌లను ప్రభుత్వం గుర్తించి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు చేయూతను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫొటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుంకుంట్ల లాలు, అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ గొట్టం రవి, నగేష్, ఉపేందర్, సప్తగిరి, కలర్ ల్యాబ్ వాసు, శ్రీరామ్,ఎస్ఎస్ శ్రీను,హరీష్, రమేష్ ,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు: ఎస్సై

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)



నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై సైదులు హెచ్చరించారు. మండల కేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల షాపులను ఎస్ఐ సైదులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలను ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువులషాపు యజమానులను హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ అధికారి దివ్య రికార్డులను పరిశీలించారు. వీరివెంట నాగార్జున సాహస్ తదితరులున్నారు.

రాష్ట్ర ఆవిర్భావ ఏర్పాట్లను చేపట్టండి

- అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- జూన్ 15 వరకు సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జూన్ 2న చేపట్టే తెలంగాణ ఆవిర్భావ వేడుకల నిర్వహణ సందర్భంగా జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, ఏఆర్ అదనపు కలెక్టరేట్ ఎస్పీ జనార్దన్ రెడ్డిలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్, శాసన మండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆవిర్భావ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడకూడా వేడుకల్లో కోడ్ వాయిలేషన్ కాకుండా చూడాలని ముఖ్యంగా ఆవిర్భావ వేడుకల్లో ఉద్యమ కారుల త్యాగాలు, స్మరించుకోవడం ఉండాలని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ల నుండి జిల్లా పరిషత్ కార్యాలయాలు అలాగే అన్ని మున్సిపాలిటీలలో వేడుకలు నిబంధనల మేరకు జరుపుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా కలెక్టరేట్ ఆవరణలో వేడుకలు ఉదయం 9 గంటలకు నిర్వహించాలని అలాగే బయట ఉన్న కార్యాలయాల్లో ఉదయం వేడుకలు జరుపుకోవలని సూచించారు. ఈ వేడుకల్లో శకటాలు, స్టాల్స్, ఆస్తుల పంపిణీ లాంటివి చేపట్టరాదని అలాగే సాంస్కృతిక కార్యక్రమంలో తక్కువ బృందాలతో చేపట్టాలని, ఎక్కడకూడా ఫ్లాగ్ కోడ్ 2002 ననుసరించి ప్లాస్టిక్ జెండాలు ఆవిష్కరణలో చేపట్టారదని సూచించారు.శాసన మండలి ఎన్నికలు అధికారులు, సిబ్బంది అందరూ సమర్ధవంతంగా ఎక్కడకూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ అప్పారావు, డీఆర్డీఓ మధుసూదన్ రాజు, డీఎఫ్ఓ సతీష్ కుమార్, డీఈఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్, సిపిఓ కిషన్, డిఎస్ఓ మోహన్ బాబు, డీడబ్ల్యూఓ వెంకటరమణ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 15 కల్లా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి.. సీఎంఆర్ పెట్టని వారిపై చర్యలు



ఖరీఫ్ సీజన్ 2023-24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని జూన్ 15లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో సీఎంఆర్ రైతు డెలివరీపై సమీక్షించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ జూన్ 15 కల్లా పూర్తి చేయాలని నిర్దేశత సమయంలోగా మిల్లుల వారిగా తమ కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. సీఎంఆర్ బకాయి ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సీఎంఆర్ అప్పగించకపోతే అట్టి మిల్లులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాని రైస్ మిల్లుల యజమానులకు రెవెన్యూ సమన్స్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు. మిల్లుల వారీగా వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డీఎస్ఓ మోహన్ బాబు, సివిల్ సప్లై డిఎం రాములు డిఎం మార్కెటింగ్ సోమశేఖర్ శర్మ ఏఎస్ఓ పుల్లయ్య కోదాడ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు, సెక్రెటరీ, మధు, జయప్రకాష్, సూర్యాపేట సెక్రెటరీ చంద్రశేఖర్, డిటిసిఎస్ లు రామ్రెడ్డి, రాజశేఖర్, నాగలక్ష్మి విజయ శేఖర్, 50 మిల్లులకు చెందిన యజమానులు పాల్గొన్నారు.



తొట్ల మల్సూర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం నిర్మాణ తొలి అధ్యక్షులు తొట్ల మల్సూరు జీవిత చరిత్ర పుస్తకం, విగ్రహావిష్కరణ సందర్భంగా జూన్ 23న జరిగే భారీ సభను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు మంగళవారం మండల కేంద్రంలోని తొట్ల మల్సూర్ స్మారక భవనంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్సూర్ మండల పరిధిలో చిల్పకుంట్ల గ్రామంలో 1924లో గీత కార్మికుడు మల్లయ్య కనకమ్మల తొలి సంతానం. చిన్నతనంలోనే పాలేరు కొనసాగుతున్న రోజులలో భూస్వాముల పెత్తందారీ విధానం కింద గ్రామాల్లో నలుగుతున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఏర్పడిన గుత్ప సంఘంలో సభ్యుడిగా తన 17వ ఏట ఉద్యమంలో చేరారు. సూర్యాపేట ప్రాంత కమ్యూనిస్టు ఆర్గనైజర్లు మద్దికాయల ఓంకార్, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ల శిక్షణలో కమ్యూనిస్టు గెరిల్లాగా మారి దళ సభ్యుడిగా పనిచేశారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా నల్లగొండ వరంగల్ ఖమ్మం కరీంనగర్ జిల్లాలోని గీత కార్మికులు సంఘటితంగా చేసిన త్యాగ పోరాట ఫలితంగానే ఈనాటి ఎక్స్గ్రేషియా, పెన్షన్ సాధించుకో గలుగుతున్నాం అన్నారు. ఆయన సింగిల్ విండో చైర్మెన్‌గా రెండు పర్యాలు, నూతనకల్ తొలి జెడ్పిటిసిగా ఎన్నో పదవులు పొందారన్నారు. వారి సతీమణి తొట్ల మల్లమ్మ కల్లుగీత కార్మిక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘంలో పని చేసినారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం తుమ్మల సైదయ్య గుణగంటి కృష్ణ బోడపట్ల జయమ్మ జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్ బత్తుల జనార్ధన్ జిల్లా కమిటీ సభ్యులు బట్టిపల్లి నాగమల్లయ్య తోట్ల ప్రభాకర్ బెల్లంకొండ ఇస్తారు మండవ సైదులు బొల్లెపల్లి శ్రీనివాస్ ఆకుల రమేష్ గుణగంటి వెంకన్న నకిరేకంటి శ్రీను గుడిపూడి శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా నాయకులు కందాల శంకర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రంలో నూతన విద్యాసంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ల నియామకం జరిగేలా చూడాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26,804 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఔట్ సోర్సింగ్ సర్వీస్ పర్సన్‌లను తొలగించి ఆ బాధ్యతలు స్థానిక గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులు చేపట్టాలని గత ప్రభుత్వం ఆదేశించిందని, కానీ క్షేత్రస్థాయిలో అనేక కారణాల చేత ఈ నిబంధన ఆచరణ సాధ్యం కావడం లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్‌లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, గత సంవత్సరం మన ఊరు మనబడి కింద మంజూరైన పాఠశాలలకు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టర్లకు నిధులు రాకపోవడంతో కొన్ని పాఠశాలల్లో మన ఊరు మనబడి కింద పనులు ఆగిపోయాయని, తాము చేసిన పనులకు నిధులు రాకపోవడంతో మిగతా మిగిలి ఉన్న పనులను చేయలేకపోతున్నామన్నారు. ప్రభుత్వం పెండింగ్ నిధులను మంజూరు చేసి పూర్తిగా పనులు అమలు జరిగేటట్లు చూడాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షిస్తున్న ప్రధానోపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

హనుమాన్ జయంతి వేడుకలు ప్రారంభం

- పాల్గొన్న సుధాకర్ పీవీసీ అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ దంపతులు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీసు రోడ్డులో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న హనుమాన్ జయంతి వేడులు మంగళవారం కలశస్థాపనతో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, విశ్వక్సేన పూజ, సుందరకాండ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధాకర్ పీవీసీ అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా నేడు(బుధవారం) ఉదయం 8 గంటలకు ఆంజనేయస్వామికి అష్టోత్తర శతఘటాభిషేకం, సుందరహోమం, అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు, ఇన్చార్జి కార్య నిర్వాహణాధికారి వై.శ్రీనివాసరెడ్డి, అర్చకులు దరూరి శ్రీ రామానుజాచార్యులు, దరూరి శ్రీధరాచార్యులు, దరూరిశ్రీనాథ చార్యులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, భక్తులు పబ్బా రామమూర్తి, జయ ప్రద, కొత్తా రజనీ, శ్రీరంగం రాము, మీలా రవి శంకర్ దేవాలయ క్లర్క్ దేవేంద్ర చారి, కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.



లింగమంతులస్వామి జాతరలో భక్తుల సందడి

- ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని గట్టిగల్లు గ్రామంలో శ్రీ లింగవంతల స్వామి జాతర ఉత్సవాలు మంగళవారం భక్తులతో సందడిగా మారింది. యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతుల స్వామి జాతర ఉత్సవాలలో మూడవరోజు మాణిక్యమ్మ వేషధారణ ఫలహారపు బండ్ల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో వివిధ గ్రామాల నుండి వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం గుడి వద్ద జాతరకు వచ్చే భక్తుల కోసం స్థానిక దాతలు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించి బెరి వాయిస్తూ యాదవ భక్తులను ఉత్సాహ పరుస్తు సందడి చేశారు. ఆలయ నిర్వహణ కమిటీ బయ్య రాములు, బయ్య అబ్బాయ్యలు దామోదర్ రెడ్డిని వేనారెడ్డిని సత్కరించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కందాల వెంకటరెడ్డి, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, శిగ శ్రీనివాస్, అయోధ్య రాములు, కోన రాజు, మార్త వెంకటేష్ సామ సత్తిరెడ్డిలు ఉన్నారు.

చెరువు భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

- పాలవరం చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డీఈఈ



నవతెలంగాణ-కోదాడరూరల్

చెరువు భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డీఈఈ హెచ్చరించారు. అనంతగిరి మండల పరిధిలోని పాలవరం గ్రామ శివారులో గల చెరువుపై కొంతమంది అక్రమార్కులు సుమారు మూడు ఎకరాలకు పైగా చెరువు భూమిని కబ్జా చేసి చెరువు మట్టితోనే పొలాలుగా ఏర్పాటు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఇదే విషయం ఆ నోట, ఈ నోట పడి కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో సంబంధిత ఇరిగేషన్ డిఈఈ, ఏఈలు మంగళవారం చెరువును పరిశీలించి మాట్లాడారు. చెరువు భూమిని ఆక్రమించి పొలాలుగా ఏర్పాటు చేసుకుంటున్న కొంతమందిని పిలిచి హెచ్చరించామని తెలిపారు. ఇలాంటి ఆక్రమణ చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు. పొలాలు ఏర్పాటు చేసుకున్న చెరువు మట్టిని రెండు రోజుల్లోపు తిరిగి చెరువు కట్టకు పోయాలని ఆదేశించామని తెలిపారు. మరోసారి చెరువు భూమి అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలవరం చెరువుకు రెవిన్యూ సర్వేయర్ పూర్తిస్థాయిలో హద్దులు ఏర్పాటు చేస్తే చెరువును సంరక్షించుకుంటామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

ఆశా కార్యకర్తలకు, సిబ్బందికి ఆరోగ్య బీమా కల్పించాలి

- తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్

నవతెలంగాణ-సూర్యాపేట



గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేవిధంగా పలు ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి ఆరోగ్య బీమా కల్పించాలని తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవలే మృతి చెందిన ఆశా కార్యకర్త ఉదయశ్రీ మృతికి సంతాపంగా మంగళవారం స్థానిక గాంధీనగర్‌లోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంతాపసభలో ఆయన మాట్లాడారు. ప్రజరోగ్య వ్యవస్థలో పలు రకాల వ్యాధులను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నలలో భాగంగా ఆరోగ్య సిబ్బందితో పాటు ఆశ కార్యకర్తలు పలు రకాల వ్యాధుల బారినపడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చికిత్స తీసుకొనే ఆర్థిక స్తోమత లేక చివరకు మరణాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేఖ్య తండాలో ఆశాకార్యకర్తగా పనిచేస్తూ గత కొన్ని సంవత్సరాలనుండి కాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించిన ఉదయశ్రీ కుటుంబానికి మనోధైర్యం కల్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కాసారాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తోడ్పాడుతో కొందరు వైద్యాధికారుల సహకారంతో కొంతమంది యూనియన్ నాయకులు ఇచ్చిన మొత్తాన్ని కలిపి సుమారు రూ. 60,000 ఫిక్స్ డిపాజిట్ చేసి ఆమె కుటుంబానికి ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించిన కాసారబాద ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, సిబ్బందికి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలన అధికారి డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ చంద్రశేఖర్, యూనియన్ నాయకులు మేరీ నిర్మల, సుకన్య, బూతరాజు సైదులు, మేరీ, సరస్వతి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, జానీ బేగం, విజయ తదితర సిబ్బందితో పాటు మండల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



'యాగన్న ఆశయాలను కొనసాగించాలి'

నవతెలంగాణ-అర్వపల్లి

పోలబోయిన యాగన్న ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెంలో ఆ పార్టీ నాయకుడు పోలబోయిన యాగన్న(వెంకన్న) 3వ వర్ధంతి సందర్భంగా పాటల సీడీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సభకు పార్టీ సబ్ డివిజన్ నాయకులు పోలబోయిన లింగయ్య అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ.. యాగన్న దోపిడీ పీడలు లేని రాజ్యం కోసం జరిగే పోరాటంలో భాగస్వామ్యం అవుతూ తన ఊరు, కుటుంబాన్ని వదిలి పార్టీ పూర్తి కాలం పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, అరుణోదయ డివిజన్ అధ్యక్షులు తడకమళ్ల సంజీవ్, గ్రామ కార్యదర్శి వడకల బయన్న, చామకూరి నర్సయ్య, పోలేబోయిన మధుకర్, పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కోదండ రామాలయంలో మండల పూజ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లలో తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీకోదండ రామాలయంలో ఈ నెల 30న మండల పూజామహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం తెలిపింది. ఉదయం 6 గంటల నుండి 9:30గంటల వరకు గోపూజ, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, పుణ్యాహ వాచనము 9:30 గంటల నుండి 11 గంటల వరకు సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకం, 11:30 నుండి 12:30 వరకు మూలమంత్ర సహిత సుదర్శన హోమం మధ్యాహ్నం 1 గంటలకు నైవేద్యము ప్రసాద వితరణ, అనంతరం దాతలకు సన్మానం సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు.

ఎన్‌టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

- బుర్రి వెంకటేశ్వర్లు, సామాజికవేత్త గుండా రమేష్
- పలు చోట్ల ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్టీఆర్(సీనియర్) 35 ఏండ్ల పాటూ వెండితెరపై భారత రామాయణ గ్రంథాలలోని వివిధ పాత్రలు అద్భుతంగా పోషించి భారతీయ సంస్కృతికి జీవం పోశారని ఆయనకు సత్వరమే భారతరత్న ప్రకటించడమే ఆయనకు ఘన నివాళి అని జ్ఞాన సరస్వతి సంస్కృతిక కళావేదిక



సూర్యాపేటలో..

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, సామాజికవేత్త గుండా రమేష్‌లు అన్నారు. ఎన్‌టి రామారావు 101వ జయంతి సందర్భంగా జ్ఞాన సరస్వతి సంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు జాతి చైతన్యాన్ని దశదిశల వ్యాపింపజేసిన మహానటుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ఖ్యాతి శిఖరం ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సహా గాయనీ మణులు సరిత, సుజాత ,విజయ, నక్క శ్రీనివాస్లతో ఎన్టీఆర్



కోదాడరూరల్..

చిత్రాలలోని పాటల గీత మాలికలను ఆలపించి అలరించారు.

కోదాడరూరల్: తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉపగండ్ల సరోజ ముత్తినేని సంధ్యారాణిలు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎస్వీ జూనియర్ కాలేజీలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షులు చాపల శ్రీను, చిలుకూరు మండల నాయకులు కొండ సోమయ్య, ఉపగండ్ల శ్రీనివాసరావు, సహదేవ్ కొల్లుసత్యనారాయణ,షేక్ బాబా షరీఫుద్దీన్, ముంద్రా రవికుమార్, కొత్త రాంబాబు, గంధం రామకృష్ణ, కొత్త సజ్జా రామ్మోహన్రావు, నెల్లూరి వెంకటేశ్వరరావు, షేక్ హబీబ్.చావా హరినాద్,కొత్త నరేష్‌రెడ్డి, హనుమంతరావు, ఏడుకొండలు, ముంద్రా సత్యనారాయణ, ఏటుకూరి సురేష్, రేవంత్ రెడ్డి, బత్తినేని రవీంద్ర, సత్యావతి, భారత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలాగే.. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఓరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొల్లు వెంకటేశ్వరరావు, ముంద్రా మల్లికార్జున్, వేమూరి సురేష్,యర్ర లక్ష్మీనారాయణ, మైక్ నాగుల్, గౌను శ్రీనివాస్ గౌడ్, రంగాచారి, అప్పారావు, టేకుమట్ల దుర్గారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 101వ జయంతిని నేరేడుచర్ల పట్టణంలో తెలుగుదేశం



నేరేడుచర్లలో..

పార్టీ వాణిజ్య సెల్ నాయకులు పాల్వాయి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, సుంకరి క్రాంతి కుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు, పాతూరు శ్రీనివాసరావు అర బండి కిరణ్, చిట్టిబాబు, యారవ సురేష్, ఎర్ర సింగ్ నారాయణ, చెరుకూరి రవి, అల్లు భూషణం, సుంకరి ప్రదీప్తి అనుష, పాల్వాయి అనిత, నిమ్మగడ్డ పూర్ణ, పుల్లయ్య, సామ సైదులు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని కోదాడ రోడ్డు నందు గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జన్మదిన వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి, పట్టణ అధ్యక్షుడు కొమ్ముగాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చల్లా వంశీ మరియు పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చిలుకూరు: తెలుగు జాతికి నిండు గౌరవం తెచ్చిన వ్యక్తి ఎన్‌టి రామారావు అని టిడిపి జిల్లా కార్యదర్శి కొల్లు నరసయ్య అన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతిని మంగళవారం కోదాడ మిర్యాలగూడ జాతీయ రహదారిపై చిలుకూరు బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కొండ సోమయ్య కొల్లు సత్యనారాయణ మరిది శీను ఎస్కే మస్తాన్ గుండు వీరబాబు సిద్దెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసం వద్ద మంగళవారం ఆలేరు మండలంలోని మంద నపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యుడు కడకంచి బీరయ్య,హమాలీ సంఘం అధ్యక్షులు మారబోయిన పరుశరాములు,నోముల యాదగిరి, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు చీకట్ల వెంకటేష్, ఐల రాము, ఐలస్వాతి, కర్రే కిష్టయ్య, బేతిసంతోష్, వరాల గణేష్,దేవర మల్లేష్,వెంకటేష్, కర్నాకర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆలేరు మండల అధ్యక్షులు కోండ్రాజు వెంకటేశ్వరరాజు, వైస్ ఎంపీపీ గాజుల లావణ్యవెంకటేష్ ,యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు సురేష్, మందనపల్లి గ్రామశాఖ అధ్యక్షులు నోములవెంకటేష్, గౌరవాధ్యక్షులు ఊట్కూరిఅంజయ్య మాజీ వార్డు సభ్యులు కడకంచి పద్మరాజు, కాంగ్రెస్ మత్స్యశాఖ మండల ఉపాధ్యక్షులు అన్నం పెద్దసిద్ధులు, పాలసంఘం చైర్మెన్ కడకంచి కృష్ణ,పూర్ణ భాస్కర్, ఐల శ్రీనివాస్, పంగ కర్నాకర్, కుర్రి ఉమేశ్, కుర్రి నరేందర్, కె.మధు, పాల్గొన్నారు.

కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం నాడు కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి పార్లమెంటు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ జూన్ 4వ తేదీన పార్లమెంట్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సందర్భంగా చేపట్టాల్సిన చర్యల గురించి ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కలెక్టర్ హనుమంతు కే.జండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్‌చంద్ర, అదనపు కలెక్టర్లు పి.బెన్ షాలోమ్, కే.గంగాధర్, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘనసన్మానం

- ఇచ్చిన హామీని నెరవేర్చుకున్న ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



శాసనసభ ఎన్నికల సమయంలో తన గెలుపు కోసం 1990-91 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు ఎంతో కృషి చేశారని, ఒక్కొక్కరు 100 ఓట్లకు పైగా ఓట్లు వేయించి తన గెలుపునకు కృషిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.సోమవారం గోశాల ఫంక్షన్‌హాల్ లో 1990-91 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషిచేసిన తన తోటి పదవ తరగతి విద్యార్థులందరికీ రుణపడి ఉంటానని, తన స్నేహితులు ఎవరైనా నన్ను ఎమ్మెల్యేగా భావించవద్దని, మీలో ఒక అన్నగా.. తమ్ముడిగా భావించాలన్నారు.ఏదైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తానని హామీ ఇచ్చారు.పదవులు శాశ్వతం కాదని.. స్నేహమే శాశ్వతమన్నారు.పదవ తరగతి అయిపోయి 33 ఏండ్లవుతున్నా ఇప్పటికీ స్నేహంలో ఎలాంటి కల్మషం లేకుండా అక్కాచెల్లెళ్ళు.. అన్నా తమ్ముళ్ల మాదిరిగా కలిసి ఉండడం చూస్తుంటే ఇది ఒక కుటుంబంలాగా ఉన్నదన్నారు. పదవ తరగతిలో మానిటర్ గడ్డమీది మాధవులు ఉండేవాడని, ఇప్పటికీ తాను స్నేహితులందరికీ పెద్దగానే ఉంటున్నారని తెలిపారు.గడ్డమీది మాధవులు మాట్లాడుతూ 1990-91 బ్యాచ్ స్నేహితులందరూ ఇప్పటికీ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.మా పదవ తరగతి విద్యార్థుల సాధక బాధకల్లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్ల లక్ష్మారెడ్డి, దేవస్థానం ఈఈ రామారావు, బి.యాదగిరి, కొన్ని రవీందర్, కీసరి కిషన్‌గౌడ్, దీకొండ వెంకటేష్, బబ్బూరి పోశెట్టి, గుండ్లపల్లి నర్సింహ, చిత్తర్ల బాలయ్య, బెలిదే నవీన్, ప్రవీణ్, దోర్నాల భాస్కర్, గీతాకుమారి, గుండు భాగ్యమ్మ, స్వర్ణలత, ఆండాలు, పార్వతి, వేణుమాధవి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రమాదవశాత్తు లిఫ్ట్‌పై నుండి జారిపడి మృతి చెందిన చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు. మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన మేకల సత్యనారాయణ కొద్ది రోజుల కింద ప్రమాదవశాత్తు లిఫ్ట్ పనిచేస్తూ పైనుండి జారిపడి మృతి చెందాడు.పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలాల్‌పురం (2005-2006) బ్యాచ్ విద్యార్థులు సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి మంగళవారం రూ.లక్ష మృతుని కూతురు పేరు మీద డిపాజిట్ చేశారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ చిన్నవయస్సులోనే మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపేందర్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సురేష్, పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు, స్నేహితులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయం

నవతెలంగాణ-రాజపేట

ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయమని తాజా మాజీ సర్పంచ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి జోస్యం చెప్పారు.మంగళవారం రాజపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.అన్ని ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ప్రకారం బీఆర్ఎస్ అభ్యర్థి గెలవనున్నట్టు దీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్యగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకల జస్వంత్, బూర్గునర్సిరెడ్డి, రామచంద్రారెడ్డి, గౌరయ్య పాల్గొన్నారు.

రామకృష్ణశర్మకు ఘనసన్మానం

నవతెలంగాణ-రాజపేట



మండలకేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్‌శర్మను మంగళవారం ఘనంగా సత్కరించారు.పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో రామకృష్ణ ప్రసాద శర్మ చేస్తున్న ప్రత్యేక పూజలు, విశిష్ట సేవలను గుర్తు చేస్తూ పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్రంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను 75శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందించాలని, జూన్ లోపే రైతు రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు.మంగళవారం ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి నకిలీ బెడద లేకుండా ప్రయివేట్ ఫర్టిలైజర్ దుకాణాల వారు అమ్మే విత్తనాలు కాకుండా ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు,విత్తనాలు,ఫెస్టిసైడ్స్ అందించాలని డిమాండ్ చేశారు.సన్నాలతో పాటు దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా బోనస్ ప్రకటించాలని కోరారు. పంటలకు సమగ్రపంట బీమా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య కళ్లెపు అడవయ్య ఇక్కిరి సహదేవ్, మామిడాల బల మల్లేష్, నేరేడు స్వామి, నీల అర్జున్, మారిజోడు సిద్దేశ్వర్‌రెడ్డి, కట్టా సమరసింహారెడ్డి, ఇక్కిరిసిద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో నూతన గేట్లు ఏర్పాటు



నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని సంగెం గ్రామంలో భీమలింగం కత్వా గేట్లు శిథిలావస్థకు చేరడంతో వాటి స్థానంలో మూడు నూతన గేట్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తన సొంత నిధులతో మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

జూన్ 10న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు

నవతెలంగాణ-భువనగిరి

జూన్ 10న హైదరాబాద్, సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు - సవాళ్లు' అనే అంశంపై నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధిహామీచట్టాన్ని బీజేపీ అధికారంలోకొచ్చిన పదేండ్లకాలంలో కూలీలహక్కులను హరించి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర పన్నుతుందని విమర్శించారు.కూలీల డిమాండ్‌కు అనుగుణంగా పనులు కల్పించడం లేదని తక్కువ మందికి పని కల్పిస్తున్నారని ఈ వారం పని కల్పించిన గ్రూపుకు తర్వాత వారంలో పని కనిపిస్తున్నారన్నారు.గ్రామంలో 20 పనులు మాత్రమే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం చాలా దారుణమన్నారు.ఈ ఏడాది అదనంగా 28 రూపాయలు కూలి పెంచి కూలీలపై పనిభారం రెండింతలు పెంచిందని చెప్పారు.ఎనిమిది గంటలు పని చేయాలని, రెండు పూటలు ఫొటోలు దిగాలని, టార్గెట్‌కు అనుగుణంగా పనిచేస్తేనే 300 రూపాయలు ఇస్తామని కఠినమైన నిబంధనలతో కూలీల శ్రమ దోపిడికి ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు.ఈ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం పరిరక్షణ కోసం, కొలతలను రద్దుచేసి ఆరు గంటల పనికి రూ. 600 వేతన ఇవ్వాలని, 200 రోజుల పని పని దినాలు కల్పించాలని, వారం వారం వేతనాలు చెల్లించాలని, పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలని, పని ప్రదేశంలో నీళ్ళ ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు పిల్లల సంరక్షణకు ఆయాను నియమించాలని, పనిముట్లు పలుగు పారా తట్టలు ఇవ్వాలని కోరుతూ నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సు నిర్వహి స్తున్నట్టు తెలిపారు.ఉపాధికూలీలు, వ్యవసాయ కూలీలు, ఉపాధిలో పనిచేస్తున్న సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సదస్సుకు ముఖ్య అతిథులుగా గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, సంఘం జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు శివదాసన్, అఖిల భారతవ్యవసాయకార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగిస్వామి, కూకుట్ల చొక్కాకుమారి జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, వల్లంబట్ల శ్రీనివాసరావు, పిట్ట రాములు, దొడ్డి భిక్షపతి, బోయ యాదయ్య, అంజయ్య, టంటం వెంకటేశం, ప్రసాదం విష్ణు పాల్గొన్నారు.



జూన్ 3 నుంచి 11వ తేదీ వరకు టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



వచ్చే నెల జూన్ మూడవ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఉదయం 9:30 నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని, పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ హనుమంత్ కే.జండగే ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు.వేసవి దృష్ట్యా విద్యార్థుల కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయానుకూలంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షాకేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు.పరీక్షాకేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.జిల్లా విద్యాశాఖాధికారి కే.నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు గాను 3 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 1,070 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం, సిట్టింగ్‌స్క్వాడ్స్‌ను నియమించామని తెలిపారు. విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు.



నమిల ఊరచెరువు నుండి అక్రమంగా మట్టి తొలగింపు

- విచారణ చేపట్టిన ఐబీ, పోలీసు అధికారులు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని నమిల రెవెన్యూ గ్రామ పరిధిలోని ఐబీ పరిధిలోని ఊర చెరువులో వందలాది ట్రిప్పుల మట్టిని అక్రమంగా తరలించారు.పోలీసులు, ఐబీ అధికారులు తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంఘటనాస్థలం వద్ద విచారణ చేపట్టారు.సమీప రైతు తన పొలంలోకి చెరువుమట్టిని తరలించుకున్నట్టుగా ప్రాథమిక విచారణలో తేలింది.అనుమతి లేకుండా చెరువుకట్టకు ప్రమాదం పొంచి ఉండేలా మట్టిని ఇష్టమొచ్చినట్టుగా తరలించారని, ఈ విషయంపై ఐబీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని రైతులు ఆరోపించారు.

ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి,విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి,పర్మిషన్ లేని విద్యాసంస్థలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజులు కోరారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రయివేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలని కోరుతూ కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ప్రయివేట్, కార్పొరేట్ సంస్థలు ఫీజులో నియంత్రణ చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని ప్రకడ్బందీగా అమలు చేయాలని కోరారు.పర్మిషన్ లేని శ్రీ చైతన్య విద్యా సంస్థలను మూసివేయాలని,ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకువచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన ఇప్పటివరకు ఎలాంటి చొరవ తీసుకోలేదని విమర్శించారు. ప్రజలు విద్యార్థుల చదువుల కోసం రూ.లక్షల ఫీజు కడుతున్నారని, ప్రభుత్వ విద్యారంగంపై తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోతుందన్నారు.దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే, ప్రభుత్వ స్కూల్‌లో సరిపడా మౌలిక సౌకర్యాలు లేవు టీచర్లు లేవన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లెశివ, వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బర్రె రాజు పాల్గొన్నారు.



గుట్ట హుండీ ఆదాయం రూ.3.93 కోట్లు

నవతెలంగాణ-యాదగిరి గుట్ట

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి 35 రోజుల హుండీ ఆదాయం రూ.3.93 కోట్లు వచ్చిందని ఆ ఆలయ ఈఓ భాస్కర్‌రావు మంగళవారం తెలిపారు. మిశ్రమ బంగారం 174గ్రాములు, మిశ్రమవెండి ఏడు కిలోలు,విదేశీ రూపాయలు అమెరికా-1359 డాలర్లు, ఆస్ట్రేలియా-25 డాలర్లు, ఇంగ్లాండ్-55 పౌండ్స్, యూఏఈ-65 దిరమ్స్, మలేషియా-1 రింగిట్స్, యూరోప్-20 యూరో, నేపాల్-10, రుపిస్, కెనడా-30 డాలర్స్, సౌదీ అరేబియన్ 66 రియల్, సింగపూర్ 50 డాలర్స్, స్కాట్లాండ్ 5 పౌండ్, మాల్దీవ్స్ 10 రూపియా, మాళవి 2000 క్వచ, మయన్మార్ 100 క్యాట్,కువైట్ 2 దినార్, కతార్ 1 రియల్, థాయ్ 20 బాట్, మలేషియా 1 రైంగిట్, నేపాల్ 10 రూపి, బంగ్లాదేశ్ 10 టాకాలు వచ్చాయని వివరించారు.

విత్తనసేకరణలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మోటకొండూర్



విత్తనాల కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని చాడ వ్యవసాయ విస్తరణ అధికారి బి.రమేష్ రైతులకు తెలిపారు.మంగళవారం మండలంలోని చాడ క్లస్టర్ పరిధికి చెందిన నాంచారిపేట గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనసేకరణ గురించి, ఎరువుల వాడకంలో తీసుకునే పలు జాగ్రత్తల గురించి వివరించారు.ఈ సమావేశంలో రైతులు సుధాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, దయాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, పుల్లారెడ్డి, బాల్‌రెడ్డి, పర్వతాలు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

మాజీ సీఎం ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారతరత్న అవార్డు ఇవ్వాలని టీడీపీ మండల కన్వీనర్ అవ్వారి సుబ్బారావు కోరారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. పటేల్,పట్వారీ వ్యవస్థను రద్దుచేసి మండలవ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నీళ్ల జంగయ్య, కాటేపల్లి వెంకటేశం, నర్రి నర్సింహ, బొల్లెపల్లి భగవంతు, బొడ్డుపల్లి అంజయ్య, వావిళ్ళ సత్తయ్య, ముత్యాల భిక్షపతి, గోలి బోసుబాబు, అప్పిడి మల్లారెడ్డి పాల్గొన్నారు.


సంస్థాన్‌నారాయణపురంలో..

రామన్నపేట:సినీ పరిశ్రమలో ఎదురులేని కథానాయకుడు, రాజకీయాల్లో తిరుగులేని ప్రజానాయకుడు విశ్వవిఖ్యాత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీఆర్ అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటిగణేష్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన అద్వితీయ చరితుడు, యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండలఅధ్యక్షుడు ఫజల్ బేగ్, మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కాంగ్రెస్ అధ్యక్షులు ఆటిపాముల పెద్దలు, నాయకులు పోచబోయిననర్సింహ, తెలుగు యువత నాయకులు కందాల రాజేష్, తాటిపాముల రాజు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కుర్మా మహేందర్, నాయకులు గంజిరంగయ్య, కాట్రేగు సంజీవ, కందాలమహేష్, నకిరేకంటి రవీందర్, ఎడ్ల సురేందర్‌రెడ్డి, అవనగంటి మల్లేష్, గోదుమల సోమప్ప, పోచబోయిన జంగయ్య, కర్రె రమేష్, సండ్ల యాదయ్య, మిర్యాల నరేష్, పసునూరి ప్రదీప్, బండ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

1రైటప్: ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు 101వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండావిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.1982లో టీడీపీ జెండాను తీసుకువచ్చిన నాయకులు సామిడి రాఘవరెడ్డి, బడుగు శ్రీరాములు, మసనం ఉమామహేశ్వరం, గంగాపురం దశరథలకు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అందజేసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, నాయకులు మారగోని అశోక్‌గౌడ్, నల్లపర్వతాలుయాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, పాశం రఘుపతి, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్యగౌడ్, యాట వెంకటేశం, ముత్యాల పాపిరెడ్డి, గోవిందాచారి, తడక కోటేశ్వర్, చెరుకుఅశోక్‌గౌడ్, తీగుళ్ల అయిలయ్య, కందాల జంగారెడ్డి, గుర్రం కృష్ణయ్య, బోదుల గణేశ్ పాల్గొన్నారు.


చౌటుప్పల్‌లో..


రామన్నపేటలో నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

అధిక ఫీజులు వసూలుచేస్తూ అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం మండలకార్యదర్శి పల్లె శివకుమార్ మాట్లాడారు. చౌటుప్పల్ పట్టణంలోని ప్రయివేట్ పాఠశాలల్లో ఎల్‌కేజీ నుండే రూ.15వేల నుండి రూ.20వేల వరకు అధికంగా ఫీజులు వసూలుచేస్తున్నారని విమర్శించారు.అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ప్రయివేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతూ పాఠశాలల యాజమాన్యాలు వ్యాపారం చేస్తున్నాయని విమర్శించారు.వెంటనే ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలతో ఫీజులపై చర్చ జరిపి ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి వేముల నాగరాజు, మండల అధ్యక్షులు రాజు పెరియార్ ఉన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

బుధవారం | మే 29, 2024 | www.navatelangana.com

ఆదరణ వృద్ధాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన గీదా సురేందర్ రెడ్డి- సుజాతల మనువడు శ్రేయాస్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని కొమ్ము చాడ దశరథరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నార్కట్‌పల్లిలో ఉన్న ఆదరణ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కొమ్ము చాడ దశరథరెడ్డి, సామాజిక కార్యకర్త వేముల సైదులు, సామాజిక పాపని జయప్రకాష్, నల్ల అనిల్‌కుమార్, ఆదరణ వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

'వైద్యులపై దాడులను నిలిపివేయాలి'



నవతెలంగాణ-భువనగిరి

గ్రామీణ వైద్యులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దాడులను నిలిపివేయాలని జిల్లా అనుభవ గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులు కొండ సోమయ్య విజ్ఞప్తి చేశారు.మంగళవారం భువనగిరిలో జిల్లా అనుభవ గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వైద్యం చేయొద్దన్నారు. తమవద్దకు వచ్చే రోగులను ప్రభుత్వాస్పత్రులకు పంపించాలని కోరారు.సీఎం ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా సెక్రెటరీ పి.రవీందర్‌రెడ్డి, మండలఅధ్యక్షులు సత్తిరెడ్డి,గౌరవ అధ్యక్షుడు బాలయ్య సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు జూన్1 నాటికే..

అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయాలి

- లెక్కింపు సమయంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలి
- రౌండ్ల వారిగా ఫలితాలను వెల్లడించేందుకు ఏఆర్వోలను నియమించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జూన్ 4వ తేదీ నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అన్ని జిల్లాల్లో ఏర్పాట్లను జూన్ 1లోపే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అదనపు సీఈవోలు సర్ఫ రాజ్ అహ్మద్, లోకేష్ కుమార్, డిప్యూటీ సిఈఓ, పోలీస్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలలో జిల్లా ఎన్నికల అధికారి తో పాటు, ఒక ఇన్చార్జి అధికారిని నియమించాలని, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, గుర్తించిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించాలని, ఇందుకు సరైన విధంగా తనిఖీ చేయాలని, కౌంటింగ్ కేంద్రంలోకి ఎలాంటి రికార్డెడ్ డివైజ్‌లను అనుమతించవద్దని, మీడియాకు మీడియా కేంద్రంలో ఎప్పటికప్పుడు రౌండ్ల వారిగా ఫలితాలు వెల్లడి చేసేలా అదనపు ఏఆర్వోలను నియమించాలని సూచించారు. మీడియాతో పాటు ప్రజలకు తెలిసే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, వివిధ రకాల ఫారాలను సమర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు అదనపు సీఈఓ లు ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఏర్పాటు చేయనున్న టేబుల్లు, రౌండ్లు, పోస్టల్ బ్యాలెట్, లెక్కింపు కేంద్రంలోకి అనుమతించేవారు, సీసీటీవీలు, రిపోర్టులు, డిస్ ప్లే తదిత అంశాలపై సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, ఆర్డిఓ రవి, డిఎస్పి శివరాం రెడ్డి ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.

కల్తీ పాల వ్యాపారుల అరెస్టు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల వ్యాప్తంగా కల్తీ పాల వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం మండలంలోని ముక్తాపూర్, భీమనపల్లి కనుముక్కల గ్రామాలలో కల్తీ పాల వ్యాపారాలు చేస్తున్న వారిపై ఎస్ఓటీ పోలీసులు దాడులు జరిపారు.కల్తీ పాలు తయారుచేస్తున్న ముగ్గుర్ని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముక్తాపూర్ గ్రామానికి చెందిన కల్తీ వ్యాపారి సన్న ప్రశాంత్ అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి 60 లీటర్ల కల్తీ పాలు, 250 హైడ్రోజన్ పెరాక్సైడ్, 8 ప్యాకెట్ల దోల్పూర్ స్కిమ్డ్ మిల్క్ ఫౌడర్ స్వాధీనం చేసుకున్నారు.కల్తీ పాల వ్యాపారం చేస్తున్న మిగిలిన ఇద్దరు వ్యక్తుల నుండి కల్తీపాల తయారీకి ఉపయోగపడే మెటీరియల్ స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పచెప్పారు.ఎస్సై భాస్కర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



12 వాహనాలయజమానులపై కేసు నమోదు

- పట్టణ సీఐ సురేష్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

నెంబర్ ప్లేట్ లేని వాహనాలను రెండు నెలలుగా ముమ్మరంగా తనిఖీ చేస్తున్నట్టు పట్టణ సీఐ సురేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ సరిగా లేని 12 వాహనాల యజమానులపై కేసులు నమోదు చేశామన్నారు.ఇటీవల కాలంలో చైన్ స్నాకింగ్‌లు జరుగుతున్న నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ నాగరాజు, ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, కానిస్టేబుల్ చంద్రశేఖర్, వినోద్, శ్రీనివాస్, శ్రీనివాస్, సంజీవ, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రూప్స్, డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులను గ్రంథాలయంలో అందిస్తున్న వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రూప్స్, డీఎస్సీ పరీక్షల సమయం దగ్గరగా ఉన్నందున విజయ అవకాశాలు చేరాలంటే ఎక్కువ దృష్టి పెట్టి చదవాలని కోరారు. గ్రంథాలయంలో గ్రూపు-1 పరీక్షలకు, ఇతర పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అన్ని పరీక్షలలో విజయం సాధించాలని అందరికీ తన అభినందనలు తెలిపారు. అదేవిదంగా గ్రంథాలయంలో బోరు అవసరం ఉన్నదని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా బోరు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రూప్స్, డీఎస్సీకి ఉపయోగ పడే పుస్తకాలు కావాలని విద్యార్థుల కోరిన విధంగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయాన్ని ఉదయం 8 నుండి అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. గ్రంథాలయాన్ని శుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అన్ని వేళలలో అందుబాటులో ఉంటున్న గ్రంథాలయ ఉద్యోగులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సెక్రటరీ సీతారామశాస్త్రి, రంగారావు, శ్యామ్ సుందర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

అనాజిపురం గ్రామంలో విద్యుత్ లోఓల్టేజీ,లూజ్ లైన్, విద్యుత్ అంతరాయంతో ప్రజలు,వృత్తిదారులు, విద్యార్థులు,రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్ డిమాండ్ చేసినారు.మంగళవారం సీపీఐ(ఎం) అనాజిపురం గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కారం చేయాలని విద్యుత్ డీఈ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ లైన్లు పాతవి కావడం, లూజు కావడం,తరచుగా కరెంటు పోవడం,లోవోల్టేజి,విద్యుత్ వైర్లు తెగిపోవడం లాంటివి జరుగుతుండడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.లోవోల్టేజీ రావడంతో ఇళ్లలోని టీవీలు,ఫ్రిడ్జిలు, కరెంట్‌మోటార్లు తరుచూ కాలిపోతున్నాయని వాపోయారు.గ్రామంలో ఉన్న చేనేత కార్మికులు, చిన్నచిన్న పరిశ్రమల వాళ్లు, విద్యార్థులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు.స్పందించిన డీఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

తగ్గిన పోలింగ్ పర్సంటేజ్.. అభ్యర్థుల్లో కలవరం

- గెలుపుపై ఎవరి ధీమా వారిది
- విద్యావంతులు ఎవరికి పట్టం కట్టారనే తీవ్ర ఉత్కంఠ

నవతెలంగాణ-సూర్యాపేట

సాధారణ ఎన్నికలను తలపించేలా నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు జరిగాయి. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినప్పటికీ ఈసారి మాత్రం పట్టభద్రులు ఓటేసేందుకు వెనకడుగు వేశారు. దాంతో ఊహించని విధంగా పోలింగ్ శాతం తగ్గడం చర్చనీయాంశంగా మారింది. తగ్గిన పోలింగ్ పర్సంటేజ్ ఎవరికి లాభం చేకూరుతుందో, ఎవరికి నష్టం కలుగుతుందో అని అభ్యర్థులను కలవరపెడుతోంది. అయితే మునుపటి ఎన్నికలతో పోలిస్తే ఈసారి జరిగిన ఉప ఎన్నికలో పోలింగ్ పర్సంటేజ్ తగ్గింది. పట్టబద్రులు ఓటరు నమోదు చేసుకోవడంలోను కొంత అలసత్వం వహించారు. ఊహించని విధంగా పోలింగ్ శాతం తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. కాగా 2021లో పట్టభద్రుల ఎన్నికలు జరగగా 5 లక్షల 5 వేల 565 ఓటర్లకు గాను 3లక్షల 87 వేల 989 మంది గ్రాడ్యుయేట్స్ వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అప్పుడు 76.73శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి పోలింగ్ పర్సంటేజ్ 72.37శాతం నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి 12 వేల 806 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ శాసనసభ స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన విషయం తెల్సిందే. ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈసారి ఉప ఎన్నికల్లో కొత్తగా మళ్లీ పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించిన నేపథ్యంలో లాస్ట్ టైం కంటే తక్కువ మంది 4 లక్షల 63 వేల 839 మంది పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకున్నారు. అటు పోలింగ్ విషయంలో చేతులెత్తేశారు. ఇక పార్లమెంట్ ఎన్నికల బిజీలో పడ్డ కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఓటు హక్కు నమోదు చేయించుకోలేదు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పరిధిలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 605 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గత ఎన్నికలతో పోల్చితే పోలింగ్ పర్సంటేజ్ తగ్గడం కొందరి అభ్యర్థులను కలవర పెడుతుంటే.. మరికొందరిలో మాత్రం పోలింగ్ తగ్గడంతో తమదే గెలుపు అని కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు. ఇదిలాఉండగా ప్రభుత్వ అనుకూల ఓట్లే దాదాపుగా నమోదు అయ్యాయని అవి తన విజయానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ధీమాతో ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కోసం సమిష్టిగా కృషి చేశారని పేర్కొంటున్నారు. అటు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి కూడా గెలుపు విశ్వాసంతో ఉన్నారు. తనలాంటి విద్యావంతుని ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపడం కోసం విద్యావంతులంతా కంకణం కట్టుకున్నారని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లే తనకు పట్టం కడతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోదీపై ఉన్న విశ్వాసంతో విద్యావంతులు తనను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే శాసన మండలికి పంపుతారని బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిలు భరోసాతో ఉన్నారు. అదేవిధంగా ఫలితాల కోసం ప్రజలు కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. కాగా ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపును మాత్రం జూన్ 5న చేపట్టి, ఫలితాలను వెంటనే వెల్లడించనున్నారు.

సౌమ్య భౌతికకాయాన్ని తొందరగా తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఉన్నత చదువుల కోసం యూఎస్ఏ వెళ్లి రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గుడ్ల సౌమ్య పార్థివదేహాన్ని తొంద రగా తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళ వారం సౌమ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శిం చారు. అమెరికా నుండి సౌమ్య పార్థివ దేహాన్ని వీలైనంత తొందరగా ఇండియాకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అమెరికాలోని తానా తెలుగు సొసైటీ వారితో మాట్లాడామన్నారు.మృతురాలి తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను ఓదార్చారు.ప్రభుత్వం నుండి సహాయం చేస్తూ తాను కూడా అండగా ఉంటమని తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డికి కూడా లెటర్ పంపించామని,వీలైనంత తొందరగా మృతదేహాన్ని వారి కుటుంబసభ్యుల వద్దకు చేర్చేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్,ముఖ్యర్ల మల్లేశ్ సీస కృష్ణ పాల్గొన్నారు.

కౌంటింగ్ గోప్యతను కాపాడాలి

- కౌంటింగ్‌పై అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ
- కలెక్టర్ హనుమంతు కె.జండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



కౌంటింగ్ గోప్యతను కాపాడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కె జెండగే కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి జూన్ 4వ తేదీన స్థానిక ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ఉదయం తుంగతుర్తి, మునుగోడు, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సెగ్మెంట్లు, మధ్యాహ్నం భువనగిరి, ఆలేరు, నకిరేకల్, జనగాం అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కౌంటింగ్ విధులలో కౌంటింగ్ గోప్యతను కాపాడాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని, నిష్పక్షపాతంగా, పారదర్శకతతో కౌంటింగ్ విధులు నిర్వహించాలని సూచించారు.తిరిగి జూన్ 2న రెండవ విడత శిక్షణ ఉంటుందని తెలిపారు.కౌంటింగ్ కేంద్రంలో అన్ని వసతులు కల్పించామన్నారు. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6.00 గంటలకు తమకు కేటాయించిన టేబుళ్ల వద్ద సిద్ధంగా ఉండాలని, ఏజెంట్ల సమక్షంలో ఈవీఎం యంత్రాల సీల్ తీయాలన్నారు.పోలైన ఓట్లను అభ్యర్థి వారీగా ప్రదర్శించాలన్నారు.పోలైన ఓట్ల వివరాలను సరిగా నమోదు చేయాలని, పూర్తి అప్రమత్తతతో పారదర్శకంగా కౌంటింగ్ విధులు నిర్వర్తించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

చీటింగ్ కేసులో శ్రీపతి బిక్షపతికి మూడేండ్ల జైలు, రూ.10 వేల జరిమానా

నవతెలంగాణ-అడ్డగూడూరు



చీటింగ్ కేసులో శ్రీపతి భిక్షపతికి మూడేండ్ల జైలు, రూ.10వేల జరిమానా విధిస్తూ ఎడిషనల్ జేఎఫ్‌సిఎం కోర్టు రామన్నపేట జడ్జి చందన మంగళవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే 07.03.2018న అడ్డగూడూర్ పోలీసు స్టేషన్ నందు గ్రామీణ డాక్ సేవక్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా శ్రీపతి భిక్షపతి పిచ్చయ్య పనిచేస్తున్నాడు.ఆయన ది స్వగ్రామం నల్లగొండజిల్లా కేతెపల్లి మండలం కసనగోడు గ్రామం. ప్రస్తుతం హైదరాబాదు లోని మోహన్ నగర్‌లో నివసిస్తున్నాడు. అతను అడ్డ గూడూరు మండలం డి. రేపాక గ్రామంలో పోస్ట్ మాస్టర్ గా విధులు చేసేటప్పుడు ఉపాధి హామీ పైసలు తన సొంతానికి వాడుకున్నాడని అతనిపైన Cr.No. 16/2018 Us 409,420 IPC కేసు నమోదు అయింది. ఆ కేసులో నేడు నిందితునిపై కోర్ట్ నందు నేరం నిరూపణకావడంతో మూడేండ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించినట్టు స్థానిక ఎస్.ఐ. నాగరాజు తెలిపారు.

విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బైరాంనగర్‌లో మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారి చిన్నం శివకుమార్ ఆధ్వర్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్‌పై వివరాలను సరిచూసుకొని, విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.బిల్లు రశీదు తప్పకుండా తీసుకోవాలని సుచించారు.బిల్లు రశీదులను పంటకాలం పూర్తయ్యేవరకూ జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని తెలిపారు.గ్రామాలలో ఎవరైనా లూజ్ విత్తనాలు అమ్మితే వాటిని తీసుకోకూడదని,లూజ్ విత్తనాలు అమ్మే వారి సమాచారం వ్యవసాయ శాఖ వారికి వెంటనే తెలియజేయాలని చెప్పారు. వానాకాలం సాగు సన్నద్ధతలో భాగంగా రైతులు సేంద్రియ ఎరువుల ద్వారా పంటదిగుబడులు పెంచుకోవాలని కోరారు.పంటఅవశేషాలను కాల్చకుండా పొలంలో కలిసిపోయేలా దున్నాలని, ఇలా చేయడంతో నేలసారం పెరుగుతుందని పేర్కొన్నారు.వరిపంట వేసే రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువులైన, జీలుగ, పెసర పంటలను సాగు చేసుకొని పంట వేసే ముందు వీటిని పొలంలో కలియదున్ను కోవాలని చెప్పారు.తద్వారా భూసారం పెరుగుతుందని, విత్తనాలను నేలలో సరైన తేమఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని, వరి సాగుకు అనువైన రకాలు వాటి గుణగణాలను గూర్చి రైతులతో చర్చించారు.ఈ కార్యమంలో రైతులు మహేందర్, విజయ, భాస్కర్‌రెడ్డి, వీరస్వామి, ప్రభాకర్, మల్లేశం, సాయిలు, బీరప్ప, భూమయ్య, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఏర్పాటు అభివృద్ధికి చిహ్నం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అభివృద్ధికి చిహ్నమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతో పలు రంగాలలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి అడుగులు వేస్తోందన్నారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు. ఇందిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు నాయకులు సోమ గాని కృష్ణ సుందరి పద్మ జడ వెంకన్న జక్కుల శ్రీనివాస్ మామిడి వెంకయ్య జి వెంకయ్య స్టాలిన్ నరేందర్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని శెట్టిగూడెం శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామాపురం తండాకి చెందిన దరంసోత్ సైదులు(45) కూలిపనుల నిమిత్తం ఆత్మకూరు(ఎస్) మండల శెట్టిగూడెం గ్రామంకు వెళుతుండగా శెట్టిగూడెం శివారులో లారీ ఎదురుగా వచ్చి తను నడుపుతున్న బైక్‌ను ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. అతన్ని సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా చికిత్సా పొందుతూ పరిస్థితి విషమించి మరణించాడు. మృతుని కుమారుడు విజయ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సైదులు తెలిపారు.

జిల్లాలో విచ్చలవిడిగా కల్తీపాల తయారీ

- కల్తీ పాలను అరికట్ట లేకపోతున్న ప్రభుత్వ యంత్రాంగం
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లాలో కొందరు పాల వ్యాపారులు కల్తీ పాలు తయారు చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమా డుతున్నారు. కల్తీ పాలతో ప్రజలకు అనారోగ్యం కలుగుతుందని తెలిసినా అవి ఏ మాత్రం పట్టనట్లు తమ పని చేసుకుంటూ పోతున్నారు. జిల్లాలో ప్రధానంగా బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్ మండలాల్లో ఈ దందా అధికంగా కొనసాగుతున్నది.గతంలో అనేకసార్లు పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అరెస్ట్ చేసిన ఘటనలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా కల్తీ పాలను గుట్టుచప్పుడు కాకుండా పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నారు.

హైదరాబాద్‌కు అతి చేరువతోనే....

జిల్లాలోని భువనగిరి, బొమ్మలరామారం, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్ మండలాలు కల్తీపాలకు అడ్డగా మారడానికి ప్రధానకారణం హైదరాబాద్‌కు అతిచేరువలో ఉండడం.రవాణాపరంగా ఇబ్బందులు తలెత్తకపోవడంతో పెద్దఎత్తున వ్యాపారం సాగుతుంది. కల్తీపాలను హైదరాబాద్‌కు తరలించిన అనంతరం స్వీట్‌హౌజ్‌లు,హోటళ్లు, గృహసము దాయలకు సైతం సరఫరా చేస్తుంటారు.

కల్తీ పాలతో నష్టాలివే..

కల్తీ పాల వల్ల చిన్నపిల్లలతో పాటు పెద్ద వారు కూడా అనారోగ్యానికి గురవుతారు.వీటిలో కలిపే యూరియా, కెమికల్స్, వంటనూనె వల్ల వాంతులు, విరేచనాలు, కడుపులో తిప్పడం, అల్సర్, గ్యాస్, జీర్ణకోశ, సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు.హైడ్రోజన్ పెరాక్సైడ్, ఫార్మాల్డిహైడ్, సుక్రోజ్, నూనె, యూరియా, సర్ఫ్, బేకింగ్‌సోడా, యూరియా, పాలపొడి లాంటి రసాయన పదార్థాలను వినియోగించి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో వెలుగుచూసింది.అయితే కల్తీ పాలను దీర్ఘకాలంగా తాగడం వల్ల ప్రాణాంతక క్యాన్సర్, కాలేయం, మెదడు సంబంధిత వ్యాధులతో పాటు ఇతర దుష్ప్రరిణామాలు తలెత్తే ప్రమాదం ఉందని డాక్టర్లు వివిధ సందర్భాల్లో చెప్తున్నారు.

2023 జనవరి నుంచి 2024 మే వరకు జరిగిన కొన్ని ఘటనలు

జనవరి 31న భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో, బీబీనగర్ మండలపరిధిలోని బ్రాహ్మణపల్లిలో 400 లీటర్ల కల్తీ పాలు స్వాధీనం చేసుకున్నారు.జనవరిలో బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన ఓ వ్యాపారి పాలసెంటర్‌లో తనిఖీలు చేసిన అధికారులు విస్తుపోయారు. మృతదేహాలను భద్రపరచడానికి ఉపయోగించే ఫార్మాల్డిహైడ్ రసాయనాన్ని ఉపయోగించి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. పాల పాడవకుండా, విరగకుండా ఉండేందుకు వీటిని కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు.జనవరిలో 2023 భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్‌లో 120 లీటర్ల కల్తీ పాలు పట్టుకున్నారు.చౌటుప్పల్ మండలంలోని అల్లాపురం గ్రామంలో 160 లీటర్ల కల్తీ పాలన పట్టుకున్నారు. ఫిబ్రవరి 9వ తేదీన బుధవారం పోచంపల్లి మండలం ఇంద్రియాల లో ఒక వ్యక్తి కల్తీ పాలను తయారు చేసిన సమాచారం మేరకు ఎస్ఓటి పోలీసులు 200 లీటర్ల కల్తీ పాలు, కల్తీ కి వినియోగించే హైడ్రోజన్ పెరాక్సైడ్ బాటిలను స్వాధీనం, ఫిబ్రవరి 15న వలిగొండ మండలంలోని సంఘీ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వివిధ రకాల రసాయనలతో కృత్రిమ కల్తీ పాలు తయారు చేస్తుండగా, దాడులు జరుపు 100 లీటర్ల కల్తీ పాలు, 200ఎంఎల్ హైడ్రోజన్ పెరాక్సైడ్, 12 పాల పొడి ప్యాకెట్లు స్వాధీనం, ఏప్రిల్ 30న చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో 90 లీటర్ల కల్తీ పాలు, హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మే నెలలో పోచంపల్లి మండలం భీమనపల్లిలో 8 లీటర్ల కల్తీ పాలు , 300 ఎమ్ఎల్ హైడ్రోజేషన్ ఫైరాక్సైడ్‌ను పట్టుకున్నారు.సెప్టెంబర్ 20, 2023న పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామం, భీమనపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తుల వద్ద వేర్వేరుగా 350 లీటర్ల కల్తీ పాలు, ఉండా మిల్లీలీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్, రెండు డోలోఫర్ సిమ్ టు మిల్క్ పౌడర్, మరొక వ్యక్తి వద్ద వంద లీటర్ల కల్తీ పాలు 2 ఎంఎల్ హైడ్రోజన్ పెరాక్సైడ్, రెండు డెవలపర్ సింధు మిల్క్ పౌడర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మే 28 , 2024 న భూతం పోచంపల్లి మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో ప్రశాంత్ అనే వ్యక్తి 60 లీటర్ల కల్తీ పాలను 250 ఎంఎల్ హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను, 8 కేజీల దూల్పార్ సిమ్ టు మిల్క్‌పౌడర్ ఎస్ఓటీ పోలీసులు, పోచంపల్లి పోలీసులు కలిసి పట్టుకున్నారు.

కల్తీ క్షమించరాని నేరం : ల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి- స్వాతి

ఆహార పదార్థాలను కల్తీ చేయడం క్షమించరాని నేరం. కల్తీల వల్ల ప్రజలకు నష్టం వాటిల్లుతుంది. ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి ఘటనలను ఉపేక్షించేది లేదు. వీటితో పాటు గతంలో పాల్పడిన వారిపై ప్రత్యేకనిఘా ఉంటుంది. జిల్లాలోని అన్ని చోట్ల పోలీసు శాఖ, ఫుడ్ కంట్రోలర్ విభాగంతో సమన్వయం చేసుకుంటూ తనిఖీలు ముమ్మరం చేస్తాం. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలి.ఇలాంటి వాటిపై సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం.

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి?

- త్వరలో మంత్రివర్గ విస్తరణ
- సోనియాతో చర్చిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి దక్కనుందని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో కుటుంబపాలనను ఎంతమందించేందుకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరిన రాజగోపాల్‌రెడ్డి బీఆర్ ఎస్(కేసీఆర్)ను అధికారం నుంచి తప్పించడం బీజేపీ వల్ల కాదని భావించి తిరిగి కాంగ్రెస్‌లో చేరే సందర్భంలో తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తానని, అధికారంలోకి వచ్చాక తనకు మంత్రి పదవి ఇవ్వాలని పక్కాగా అధిష్టానంతో హామీ తీసుకుని చేరినట్టు ప్రచారం జరిగింది.ఆ మేరకు 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డి తనతో పాటు మరి కొంతమంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్నారు.అధిష్టానం హామీ మేరకు తనకు మంత్రి పదవి వస్తుందని ధీమాతోనే ఆయన ఉన్నారు.2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులుగా బట్టి విక్రమార్క,ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దామోదరం రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు,సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు,శ్రీధర్‌బాబు, కొండ సురేఖ 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.రాష్ట్రంలో ఉన్న 119 శాసనసభ స్థానాల్లో 15 శాతం మందిని మంత్రి వర్గంలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రితో పాటు మొత్తం 17 మంది మంత్రులు ఉండాల్సి ఉంటుంది.మొదటి దఫాలో ముఖ్యమంత్రితో పాటు 1 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.అంతలోనే ఎంపీ ఎన్నికలు రావడంతో తిరిగి మంత్రివర్గ విస్తరణకు అవకాశం లభించలేదు. ప్రస్తుతం ఎంపీ ఎన్నికలు ముగిశాయి.మంత్రి వర్గ విస్తరణతో పాటు జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సోనియా గాంధీతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేరళ ఎంపీ ఎన్నికల స్టార్ క్యాంపెయిన్‌గా ప్రచారం ముగించుకుని అక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లారు.మంత్రి వర్గ విస్తరణపై సోనియాగాంధీతో చర్చించినట్లు తెలిసింది.దీంతో మంత్రివర్గ విస్తరణ చేస్తారన్న ప్రచారం జోరందుకుంది. కాంగ్రెస్ నేతల్లో ఆశలు మొదలయ్యాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అధిష్టానం పక్కాగా హామీ ఇచ్చిందని త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మంత్రి పదవి దక్కుతుందని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి టీమ్‌లో రాజగోపాల్‌రెడ్డికి హోం మంత్రి పదవి దక్కనుందని నియోజకవర్గంలో చర్చ జోరు అందుకుంది.రేవంత్‌రెడ్డి టీమ్‌లో త్వరలో ఆరుగురు కొత్త వాళ్లు చేరబోతున్నారని అందులో రాజగోపాల్‌రెడ్డి ఒక్కరిని ప్రతినోటా వినిపిస్తుంది.కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తానని బహిరంగంగా ప్రకటించారు.దీంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఖాయమన్న వార్తలు వినిపిస్తున్నాయి.ఎమ్మెల్సీవెంకట్ బల్మూర్,కురుమ సామాజికవర్గానికి చెందిన బీర్ల ఐలయ్య,ఎస్టీ సామాజికవర్గానికి చెందిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎమ్మెల్యే వెడ్మబొజ్జు,ఉమ్మడి నిజామాబాద్ నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి,ముస్లిం మైనారిటీ కోణంలో షబ్బీర్‌అలీకి మంత్రి పదవులు దక్కనున్నాయన్న చర్చ జరుగుతుంది.

శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఎర్ర అఖిల్ కుమార్ పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున్న శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాటిని రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్కూల్స్‌ను సీజ్ చేయాలని డీఈఓ అశోక్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్ల మరియు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీబిగూడెం దగ్గర సీబీఎస్ఈ సెంట్రల్ స్కూల్‌కి ఎలాంటి అనుమతి లేకుండా శ్రీ చైతన్య యజమాన్యం నడిపిస్తోందని ఆరోపించారు. ప్రతిసారి శ్రీ చైతన్య విద్యాసంస్థలు అనుమతులు లేకుండా కొత్త బ్రాంచిలను ప్రారంభిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తూన్నారని అన్నారు. కార్పొరేట్ విద్య పేరుతోటి ధనార్జనే ధ్యేయంగా లక్షల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారులు వీటిని నియంత్రించకుండా, వారికి కొమ్ము కాస్తూ అండగా నిలబడుతున్నారని అన్నారు. అధికారుల అలసత్వం వల్లే కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని, ఒకపక్క అధిక ఫీజులు మరోపక్క స్పెషల్ ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, పుస్తకాలకు, నోట్ బుక్స్‌కు ఇతరత్రా వాటికి మరోరకం ఫీజులు వసూలు చేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని అన్నారు. అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున్న శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాటిపై చర్యలు తీసుకోకుంటే తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సూరం విజయ్ రెడ్డి, వీరబాబు పాల్గొన్నారు.

సోమమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సోమమ్మ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ శ్రీరాములు తల్లి సోమమ్మ మంగళవారం మృతి చెందగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ డీటీఓ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రారంభమైన తనిఖీ
- ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్న అధికారులు
- 60 దస్తావేజులు.. రూ.12500 నగదు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్గొండ జిల్లా రవాణా శాఖ (డీటీఓ) కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారుల తనిఖీలు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆకస్మికంగా ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్, ఇన్‌స్పెక్టర్లు రామారావు, వెంకటేశ్వరరావు, మరో 9 మందిసిబ్బందితో డీటీఓ కార్యాలయంలో ఆకస్మిక దాడులు చేశారు. కార్యాలయం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. లైసెన్స్, ఆర్సి, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన 60 దస్తావేజులను, 12,500 స్వాధీనం చేసుకున్నారు.

మీడియాకు వివరాలు వెల్లడించిన డీఎస్పీ

డీటీఓ కార్యాలయంలో సోదాలు నిర్వహించిన ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ మీడియాతో మాట్లాడారు. ఆర్టీవో కార్యాలయంలో అవకతవకలు జరుగుతున్నాయని, అనధికార ఏజెంట్ల ద్వారా అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని ప్రజలులు మీడియా నుండి సమాచారం అందింది. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఏసీబీ డీజీ ఆదేశానుసారం ఆకస్మిక తనిఖీ చేస్తున్నాం. మేము తనిఖీకి వచ్చినప్పుడు లైసెన్స్, ఆర్సి కోసం వచ్చిన వారు, వారితోపాటు పలువురు ఏజెంట్లు ఉన్నారు. ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నాం. జీవో నెంబర్ 1 ప్రకారం ఏజెంట్లు కార్యాలయంలోనికి రావడానికి అనుమతి లేదు. కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఏజెంట్లు లోపలికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏజెంట్ల ద్వారా కార్యాలయ సిబ్బంది ఏ విధంగా లావాదేవీలు చేస్తున్నారో విచారిస్తున్నాం. అలా లావాదేవీలు చేయడం చట్ట విరుద్ధం. ప్రజలకు సంబంధించి లైసెన్స్, ఆర్సి, పర్మిట్ తదితర దస్తావేజులు 60 వరకు దొరికాయి. వాటిని సీజ్ చేశాం. వాటితో పాటు 12,500 రూపాయల నగదు కూడా దొరికింది. అదేవిధంగా ఎంవిఐ,ఏఎంవీఐ లు, ఇతర సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కాకపోవడాన్ని గుర్తించాం. ఏజెంట్ల ద్వారా వారు చేసే లావాదేవీల విషయాలపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తాం. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం. మాకు ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన ఏ శాఖలో అయినా తనిఖీలు చేస్తాం. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చేయాల్సిన పనులు చేయకుండా లంచం అడిగితే, డబ్బులను డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం.

చర్చనీయాంశంగా 'కారు'...

ఏసీబీ అధికారుల సోదా సమయంలో డీటీఓ కార్యాలయంలో నెంబర్ ప్లేట్ లేని ఓ కారు దర్శనమిచ్చింది. ఈ కారు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ కారు ఎవరిది? నెంబర్ ప్లేట్ లేనిది ఇక్కడ ఎందుకు ఉంది? అని ఏసీబీ అధికారులు విచారణ చేయగా ఆ కారు కార్యాలయంలో పనిచేసే ఓ ఎంవిఐ ది అని తెలిసింది. అయితే ఏసీబీ అధికారులు ఎంవిఐని వివరణ అడగగా కారుకు యాక్సిడెంట్ అయిందని నెంబర్ ప్లేట్ ఊడిపోయిందని తెలిపింది. అయితే వాస్తవానికి కారు గత కొంతకాలంగా నెంబర్ ప్లేట్ లేకుండానే తిరుగుతుందని, తనిఖీల సమయంలోఆ కారు దర్శనమిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు.

విత్తన షాపుల్లో ఆకస్మికంగా తనిఖీ


నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండల కేంద్రంలోని విత్తనం షాపులను మంగళవారం ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అంతర్గత స్క్వాడ్ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యాకెట్లపై లేబుల్ సరిగా లేని కంపెనీల విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేశామని తెలిపారు.నిత్య,అగ్రిటెక్, తిరుమల,ధాన్యలక్ష్మి కంపెనీలకు చెందిన వరివిత్తనాల బ్యాగులపై డేట్ అఫ్ టెస్టింగ్,డేట్ ఆఫ్ ప్యాకింగ్ వివరాలు సరిగా నమోదు చేయకపోవడంతో అమ్మకాలను ఆపివేశామని వెల్లడించారు.డీలర్లు విత్తనాలను తీసుకువచ్చేటప్పుడే లేబుల్స్‌ను పూర్తిగా చూసి రైతులకు అమ్మకాలు చేయాలని సూచించారు.బిల్లులు లేకుండా విత్తన కొనుగోలు చేయొద్దని రైతులకు సూచించారు.గుర్తింపుపొందిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.ఈ బృందంలో మోత్కూరు ఏఓ మల్సూర్,ఆలేరు ఏఓ స్వప్న, నారాయణపురం ఏఓనాగరాజు ఉన్నారు.

బస్సుల కోసం ఎదురు చూపులు

నవతెలంగాణ-భువనగిరి



గమ్యస్థానానికి చేరుకోవడానికి ప్రయాణికులు గంటల తరబడి ఎదురు చూసినా భువనగిరి బస్టాండ్‌కు బస్సులు రావడం లేదు. బస్సుల సమయ పాలన లేకపోవడంతో పాటు కొన్ని డిపోలకు చెందిన బస్సులు బైపాస్ నుంచి పోవడంతో ప్రయాణికులు గంటల తరబడి నిలబడాల్సి వస్తుంది. ఇటు అధికారులు, అంటూ ప్రజాప్రతినిధులు బస్సులు బస్టాండ్‌లోకి రావడం కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో దారుణమని అభిప్రాయపడుతున్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన ప్రయాణికులు భువనగిరి బస్టాండ్‌లో గంటల తరబడి నిల్చోవడంతో ఇక్కడి పాలకుల తీరును తప్పుబడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి బస్సులు బస్టాండ్‌కు వచ్చే విధంగా చూడాలని కోరుతున్నారు. సెలవు దినాలు కావడంతో యాదగిరిగుట్ట వచ్చే యాత్రికులతో పాటు ఇటీవల నూతనంగా భువనగిరి శివారు ప్రాంతంలో నిర్మించిన స్వర్ణ గిరి ఆలయానికి పెద్ద ఎత్తున ప్రయాణికులు వస్తున్నారు. మధ్యతరగతి పేద ప్రజలు ఆర్టీసీనే నమ్ముకున్నారు. ఆర్టీసీ వారు మాత్రం ప్రయాణికులకు సరిపోను బస్సులను వేయలేకపోతున్నారు. శని, ఆదివారాలలో మాత్రమే ఇతర డిపోలకు చెందిన బస్సులను నడిపిస్తున్నారు. మిగతా సమయాలలో యాదగిరిగుట్ట డిపోకు చెందిన బస్సులే అత్యధికంగా నడుస్తాయి. యాదగిరిగుట్టకు ప్రస్తుతం అదనపు బస్సులు వేయాల్సి ఉంది. అదే కాక మంచినీటి సౌకర్యం మరింత పెంచాల్సి ఉంది.

మళ్లీ దంచి కొడుతున్న ఎండలు

ఎండలు మళ్లీ దంచికొడుతున్నాయి. వారం క్రితం చిరుజల్లులతోపాటు మోస్తరు వర్షం కురవడంతో వాతావరణం చల్లబడ్డది. రెండు రోజుల నుంచి భానుడి ప్రతాపానికి ప్రజలు ఇంటి నుంచి బయటికి వచ్చేందుకు జంకు తున్నారు. మధ్యాహ్నం వేళ అధిక ఉష్ణోగ్రతలతోపాటు వడగాలులు వీస్తున్నాయి. తీవ్ర మైన ఎండకు తోడు ఉక్కపోతకు ప్రజలు అల్లాడిపోతున్నారు మంగళవారం అత్యధికంగా వలిగొండ మండల కేంద్రంలో 43.2 డిగ్రీలు, యాదగిరిగుట్ట 42.1, ఆలేరు మండలం కొలనుపాక 40.8, భువనగిరి మండలం నందనం 40.7, అడ్డగూడూరు 40.6, కాగా మిగితా మండలాలలో 40 డిగ్రీలకు పైగానే నమోదు అయ్యింది. దీంతో రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి.

సూసైడ్ నోట్ రాసి వ్యక్తి ఆత్మహత్య !

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సూసైడ్ నోట్ రాసి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని మాచారం గ్రామ ఆవాసం అనిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చింతరెడ్డి శేఖర్ రెడ్డి(40) ఈ నెల 23న తన సొంత భూమిని కొలిపించేదుకు సర్వేయర్‌ను పిలిపించి భూమి కొలిపిస్తుండగా మాచారం ఎస్సి కాలనికి చెందిన ఇటికల శ్రీను భూమిని కొలవడానికి వచ్చిన సర్వేయర్ అడ్డుకొని మృతుడు శేఖర్ రెడ్డి ఆయన తండ్రి జగదీష్ రెడ్డిని బూతులు తిట్టాడని తీవ్ర మనస్తాపానికి గురై మంగళవారం మృతుని తల్లిదండ్రులు భూమిని కొలవడానికి వెళ్ళగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో సూసైడ్ నోట్ రాసి ఉదయం 11 గంటలకు ఇంటిలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రీ జగదీష్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు మృతుడు తన మృతికి శ్రీను కారణమని సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకొని, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.